జ్వాల
దశ
నిజం.. నిర్భయంగా..
బుధవారం
06-05-2026

WWW. DASHANEWS. COM

## జాతీయ రహదారి పక్కనే అక్రమ షెడ్ నిర్మాణం..!

❖ అధికారులకు కనిపించడం లేదా..?.

❖ పెద్ద అంబర్పేట తాజా హోటల్ పక్కన యథేచ్ఛగా పనులు – స్థానికుల ఆగ్రహం



**దశ, పెద్ద అంబర్ పేట :** పెద్ద అంబర్పేటలో జాతీయ రహదారి వెంట తాజా హోటల్ పక్కన భారీ షెడ్ నిర్మాణం అనుమతులు లేకుండానే కొనసాగుతుందంటూ స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రధాన రహదారి పక్కనే బహిరంగంగా నిర్మాణ పనులు జరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని మండిపడుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం జరుగుతుంటే మల్కాజిగిరి కార్పొరేషన్ అధికారులు మౌనం వహించడం వెనుక కారణాలేమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. "సాధారణ ప్రజలు చిన్న షెడ్ వేసినా వెంటనే నోటీసులు ఇస్తారు.. మరి ఇంత పెద్ద నిర్మాణం కనిపించడంలేదా..?" అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే అధికారులు స్పందించి నిర్మాణ అనుమతులపై స్పష్టత ఇవ్వడంతో పాటు అక్రమమైతే తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## పోలీసు కుటుంబానికి ఆర్థిక చేయూత చెక్కు అందజేసిన జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్



**దశ, సూర్యాపేట ప్రతినిధి :** సూర్యాపేట జిల్లా పెనపహాడ్ పోలీస్ స్టేషన్ నందు పని చేస్తున్న హెడ్ కానిస్టేబుల్ యాదగిరి ఇటీవల అకాలంగా మరణించడం జరిగినది. దివంగత పోలీసు సిబ్బంది కుటుంబాల అవసరాలు తీర్చడం లో భాగంగా పోలీసు చేయూత పథకం ద్వారా యాదగిరి కుటుంబ సభ్యులకు 2 లక్షల రూపాయల పోలీసు చేయూత పథకం చెక్కును ఎస్పీ నరసింహ ఐపీఎస్ గారు ఈరోజు జిల్లా పోలీసు కార్యాలయంలో అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సిబ్బంది కుటుంబాల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ పోలీసు శాఖ కృషి చేస్తుంది. యాదగిరి కుటుంబాన్ని పోలీస్ శాఖ అన్ని విధాల ఆదుకుంటుందని తెలిపినారు. చేయూత పథకం నిర్వహణకు జిల్లా పోలీసు సిబ్బంది ప్రతి నెల జీతం నుండి విరాళం అందిస్తున్నారని అభినందించారు. పోలీసు కుటుంబాలకు అండగా నిలుస్తున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ ఆర్ఎస్ఐ సాయిరాం, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనుల్లో కూలీల సంఖ్య పెంచాలి

❖ ఎంపీడీవో సంకీర్త్

**దశ, పినపాక:** మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో కొనసాగుతున్న ఉపాధి హామీ పనుల్లో కూలీల భాగస్వామ్యాన్ని గణనీయంగా పెంచాలని ఎంపీడీవో సంకీర్త్ అధికారులను ఆదేశించారు. మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సర్పంచులు, గ్రామ కార్యదర్శులు మరియు ఉపాధి హామీ క్షేత్రస్థాయి సిబ్బందితో ఆయన ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రామాల వారీగా పనుల పురోగతిని సమీక్షించిన ఆయన, హాజరు తక్కువగా ఉన్న గ్రామాలను గుర్తించి, అక్కడ కూలీలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లోని పేదలకు ఉపాధి కల్పించడమే ధ్యేయంగా అధికారులు పనిచేయాలన్నారు. ప్రతి గ్రామంలో అవసరమైన పనులను గుర్తించి, సాధ్యమైనంత ఎక్కువ మందికి పని కల్పించాలని తెలిపారు. ఉపాధి హామీ అమలులో ఎదురవుతున్న సమస్యలు, పెండింగ్ బిల్లులు, కార్మికులకు వేతనాల చెల్లింపు వంటి అంశాలపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. గ్రామ స్థాయిలో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తేనే పథకం పూర్తిస్థాయిలో విజయవంతమవుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశానికి హాజరైన డీఎల్పీఓ సుధీర్ కుమార్, ప్రత్యేక అధికారి తాతారావు మాట్లాడుతూ.. ఉపాధి పనుల నాణ్యతలో రాజీ పడకూడదని, ప్రతి పనిని రికార్డుల్లో సక్రమంగా నమోదు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంపీఓ వెంకటేశ్వరరావు, ఏపీవో వీరభద్ర స్వామి మరియు వివిధ గ్రామాల కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పెద్ద అంబర్ పేట భారత్ గ్యాస్ ఏజెన్సీపై భగ్గుమన్న ఆగ్రహం

❖ గ్యాస్ కోసం గడపగడపకు గోడు.. బ్లాక్ దందాతో ప్రజల ప్రాణాలపై ఆటా..?

❖ మూడు నెలలుగా సిలిండర్ లేదు.. రోడ్డెక్కిన ప్రజలు.



**దశ, రంగారెడ్డి :** పెద్ద అంబర్పేట పరిధిలోని భారత్ గ్యాస్ ఏజెన్సీపై వినియోగదారుల ఆగ్రహం అగ్గిపెట్టెలా రగిలింది. మూడు నెలలు గడిచినా గ్యాస్ సిలిండర్లు అందకపోవడంతో ప్రజలు చివరకు రోడ్డెక్కారు. "బుక్ చేస్తే సిలిండర్ లేదు.. కానీ బ్లాక్‌లో మాత్రం వెంటనే దొరుకుతోంది" అంటూ ఏజెన్సీ నిర్వాహకులపై తీవ్ర ఆరోపణలు చేశారు. ఎండలు మండిపోతున్న వేళ ఇంట్లో వంట చేయలేక మహిళలు, వృద్ధులు, చిన్నపిల్లల కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. "గ్యాస్ కోసం రోజూ ఫోన్లు చేస్తే రేపు.. ఎల్లుండి అంటూ కాలం గడుపుతున్నారు.. చివరకు మా సహనాన్ని పరీక్షిస్తున్నారు" అంటూ వినియోగదారులు మండిపడ్డారు. ఆగ్రహంతో ఏజెన్సీ కార్యాలయానికి చేరుకున్న ప్రజలు అక్కడి కంప్యూటర్లు బయటకు తీసి నిరసన తెలిపారు. అనంతరం గ్యాస్ సిలిండర్లతో జాతీయ రహదారిపై బైఠాయించి ధర్నా చేపట్టారు. దీంతో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రోడ్డంతా సిలిండర్లు, నినాదాలతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

**"ప్రజలకు లేదు.. బ్లాక్‌లో ఎలా ఉంది..?"**

సాధారణ వినియోగదారులకు సిలిండర్లు లేవని చెప్పే ఏజెన్సీ, బ్లాక్ మార్కెట్‌లో మాత్రం అధిక ధరలకు విక్రయిస్తోందని ప్రజలు ఆరోపిస్తున్నారు. "డబ్బులు ఎక్కువ ఇస్తే వెంటనే సిలిండర్ వస్తోంది..

సాధారణ ప్రజలకు మాత్రం నెల తరబడి వేచిచూడమంటున్నారు" అంటూ మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆందోళన తీవ్రరూపం దాల్చడంతో ఏజెన్సీ నిర్వాహకులు కార్యాలయానికి తాళం వేసి అక్కడి నుంచి వెళ్లిపోయినట్లు సమాచారం. సమస్యను పరిష్కరించాల్సింది పోయి ప్రజల నుంచి పారిపోవడం ఏంటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. గ్యాస్ లేక మూడు నెలలుగా వంట చేసుకోవడానికి ఇబ్బందులు పడుతున్నామని మహిళలు కన్నీటి పర్యంతమయ్యారు. ఏజెన్సీ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ హయత్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసేందుకు వినియోగదారులు వెళ్లినట్లు సమాచారం. వెంటనే అధికారులు స్పందించి గ్యాస్ సరఫరాను పునరుద్ధరించాలని, బ్లాక్ దందాపై విచారణ జరిపించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## జర్నలిస్ట్ లకు హెల్మెట్స్ పంపిణీ చేసిన జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్



**దశ సూర్యాపేట ప్రతినిధి :** రోడ్డు ప్రమాదంలో ఎవరి ప్రాణాలు పోకూడదని, ద్విచక్ర వాహనంపై ప్రయాణించేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని ఎస్పి నర్సింహా ఐపీఎస్ సూచించారు. అరైవ్ అలైవ్ రోడ్డు భద్రతలో భాగంగా అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, రోడ్డు నివారించడంలో పోలీసు అనుక్షణం కృషి చేస్తున్నాం అని తెలిపారు. సూర్యాపేట ప్రింట్, ఎలక్ట్రానిక్ జర్నలిస్టుల సంక్షేమంలో భాగంగా జిల్లా పోలీస్ శాఖ తరపున సెవెన్ స్టార్ సోలార్ ఎంటర్ప్రైజెస్ వారి సౌజన్యంతో హెల్మెట్ లు పంపిణీ చేశారు. సమాజంలో జరుగుతున్న ప్రభుత్వ అభివృద్ధి అంశాలు, పోలీసు కార్యకలాపాలు, శాఖల కార్యకలాపాలు ఇతర అంశాల గురించి ఎప్పటికప్పుడు ప్రజలకు, సమాజానికి చేరవేయడంలో జర్నలిస్టులు అనుక్షణం పనిచేస్తున్నారని అన్నారు. ఎండ వాన చలి అనక పనిచేస్తున్న జర్నలిస్టుల సంక్షేమంలో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో హెల్మెట్స్ అందజేయడం జరిగిందని అన్నారు. ప్రయాణ సమయంలో ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి ప్రమాదాల సమయంలో ప్రధాన రక్షణ పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి రవీందర్ రెడ్డి, 7 స్టార్ సోలార్ ఎంటర్ప్రైజెస్ అధికారి మల్లేష్, జర్నలిస్టు మిత్రులు పాల్గొన్నారు

## తార్నాకలో బిజేపి ఛీఫ్ రామచందర్రావు వాల్ రైటింగ్



**దశ ఓయూ:** సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్లో ఈ నెల 10న నిర్వహించతలపెట్టిన ప్రధాని నరేంద్ర మోడీ సభను జయప్రదం చేయాలనీ తెలంగాణ రాష్ట్ర బిజేపి అధ్యక్షుడు ఎన్. రామ్చందర్రావు పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం తార్నాకలో బిజేపి ఆధ్వర్యంలో నిర్వహించిన వాల్డీటింగ్ కార్యక్రమంలో బిజేపి చీఫ్ ఎన్. రామ్చందర్రావు, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, మాజీ మేయర్ బండ కార్తీకచంద్రారెడ్డి పాల్గొన్నారు. పార్టీ శ్రేణులతో కలిసి 'చలో పరేడ్ గ్రౌండ్,' మోడీ సభను జయప్రదం చేయాలి' అంటూ వాలైటింగ్ వ్రాసారు. కమలం పువ్వును అందంగా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోడీ బహిరంగ సభ విజయవంతానికి వాల్ రైటింగ్, ఫ్లెక్స్ బ్యానర్లు, వాల్పోస్టర్ల ద్వారా పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నామన్నారు. ప్రపంచ వ్యాప్తంగా దేశాలన్ని ఆర్థిక మాంధ్యంలో కూరుకుపోయినప్పటికీ మోడీ నాయకత్వంలో మన దేశం ప్రగతి పథంలో ముందుకు వెళుతుందన్నారు. కావునా ప్రజలందరూ పెద్ద ఎత్తున హాజరై మోడీకి ఘనంగా స్వాగతం పలకాలనీ తెలంగాణ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బిజేపి తార్నాక డివిజన్ ప్రెసిడెంట్ ఉపేందర్ , మేకల సారంగపాణి, తార్నాక డివిజన్ నాయకులు సతీష్ రెడ్డి,పోచయ్య, రాము, , సంపత్, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సాగు విధానాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకురావాలి



❖ జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.

**దశ సూర్యాపేట ప్రతినిధి :** జిల్లాల్లో వ్యవసాయ, ఉద్యానవన శాఖల సమన్వయంతో సాగు విధానాల్లో విప్లవాత్మక మార్పులు రావాలని, ముఖ్యంగా రైతులకు అధిక ఆదాయం అందించే పంటలపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖల ఆధ్వర్యంలో పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో నిర్వహించిన రైతు వారం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.

వ్యవసాయం కేవలం సాంప్రదాయ పంటలకే పరిమితం కాకుండా, రైతులకు ఆర్థికంగా వెన్నుదన్నుగా నిలిచే విధంగా ఆధునీకరణ చెందాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు. ఉద్యానవన, వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి, క్షేత్రస్థాయిలో రైతుల్లో అవగాహన పెంపొందించాలని ఆయన సూచించారు.

ప్రస్తుతం మార్కెట్‌లో ఆయిల్ పామ్‌కు ఉన్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని సాగు విస్తీర్ణాన్ని భారీగా పెంచాలని కలెక్టర్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. వరి ఒక్కటే కాకుండా, మార్కెట్ డిమాండ్ ఉన్న పంటల వైపు రైతులను ప్రోత్సహించాలని , ప్రతి అధికారి క్షేత్రస్థాయిలో రైతులతో సమన్వయం చేసుకుంటూ, వారికి అదనపు ఆదాయం కల్పించడమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి, జిల్లా హర్టికల్చర్ నాగయ్య, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్ రెడ్డి, జిల్లా మార్కెట్ అధికారి నాగేశ్వర శర్మ, కెవికె సైంటిస్ట్ నరేష్, తహసిల్దార్ కృష్ణయ్య, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పిపిసి కేంద్రాలలో నిల్వ ఉన్న ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించేలా చర్యలు చేపట్టాలి



❖ రాష్ట్ర సివిల్ సప్లై కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర

**దశ సూర్యాపేట ప్రతినిధి :** పిపిసి కేంద్రాలలో నిల్వ ఉన్న ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించేలా చర్యలు చేపట్టాలని రాష్ట్ర సివిల్ సప్లై కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర అన్నారు. మంగళవారం వరి ధాన్యం కొనుగోలు కార్యక్రమాల పురోగతిని సమీక్షించుటకు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి పిల్లలమర్రి కొనుగోలు కేంద్రంను సందర్శించి, అక్కడ రైతులు, పిపిసి సిబ్బందితో ఇంటరాక్ట్ అయ్యారు. అనంతరం ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులకు అందిస్తున్న సౌకర్యాలు, కొనుగోలు ప్రక్రియ, మౌలిక వసతులు, ధాన్యం నిల్వ, నిర్వహణ అంశాలను పరిశీలించి తగు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కే నరసింహ, అడిషనల్ డైరెక్టర్ రోహిత్ సింగ్ జనరల్ మేనేజర్ నాగేశ్వరరావు, డిప్యూటీ కమిషనర్ కొండలరావు, డిఎస్ఓ మోహన్ బాబు, డిఎం శ్రీధర్ రెడ్డి, డి సి ఓ ప్రవీణ్, డిఎంఓ నాగేశ్వర శర్మ, తహసిల్దార్ కృష్ణయ్య, రైతులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జ్వాల దశ
నిజం.. నిర్భయంగా..
బుధవారం 06-05-2026
ఖమ్మం-భద్రాద్రి కొత్తగూడెం జిల్లా
ఖమ్మం వైరా | సత్తుపల్లి | పాడేరు | మధిర
భద్రాద్రి కొత్తగూడెం కొత్తగూడెం | ఇల్లందు | పినపాక | భద్రాచలం | అశ్వరావుపేట
WWW.DASHANEWS.COM



# సింగరేణిలో సమ్మె యుద్ధం తప్పదు




❖ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ AITUC జనరల్ సెక్రటరీ కొరిమి రాజ్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి సింగు నర్సింగరావు

**దశ, మణుగూరు:** కారుణ్య నియామకాలు ఎగొట్టాలని రాష్ట్రప్రభుత్వం సింగరేణి యాజమాన్యం చుస్తే సింగరేణిలో యుద్ధమే జరుగుతుందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ AITUC జనరల్ సెక్రటరీ కొరిమి రాజ్ కుమార్ హెచ్ 12వ వేజ్ బోర్డు కమిటిని వెంటనే ఏర్పాటు చేయ్యాలని, వేజ్ బోర్డు కమిటి ద్వారా వేతనాలు ఇతర అలవెనుసుల తదితర సమస్యలు పరిష్కారం చెయ్యాలని డిమాండ్ చేశారు. రియాలను కుదించాలని ప్రయత్నం జరుగుతుందని అన్నారు.

మణుగూరు మనుగడ కోసం సింగరేణి బొగ్గుబ్లాకుల కోసం పోరాటం చెయ్యాలని అన్నారు. నైని బ్లాకు పరిస్థితి ఏమిటని యాజమాన్యన్ని ప్రశ్నించారు. భవిష్యతులో అండర్ గ్రాండ్ బావులు తగ్గి పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుడు సహజ మరణ చెందిన ఆ కార్మికుడి కుటుంబానికి ఆర్థిక భరోసా ఉండాలని AI TUC డిమాండ్ మేరకు 10లక్షలు SBI ఇన్సరెన్ ఇస్తుందని అన్నారు. కార్మికుడి సొంతం ఇంటి పథకం అమలు చేయ్యాలని పెర్క్స పై ట్యాక్స్ 91కోట్ల రూపాయలు విడుదల చేయ్యాలని 300మంది కార్మిక డిపెండెంట్లకు ఉద్యోగ పత్రాలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు.

మణుగూరు పి వి. కాలనీ కమ్యూనిటీ హాలులో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జరిగిన జనరల్ బాడీ సమావేశానికి M.V రామనర్సయ్య అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో AITUC తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి సింగు నర్సింగరావు మాట్లాడుతూ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అడిషనల్ జనరల్ సెక్రటరీ మిరియాల రంగయ్య గారు మాట్లాడుతూ కార్మిక హక్కులకోసం సింగరేణి పుట్టిన నాటి నుండీ నేటివరకు అనేక హక్కులు సాధించి పెట్టిందని మేడే స్ఫూర్తితో హక్కుల పరిరక్షణ కోసం సమరం సాగించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో మణుగూరు బ్రాంచి కార్యదర్శి వై.రాంగోపాల్, జి.పుల్లారావు మేకల ఈశ్వర్ రావు ఆవుల నాగరాజు ఆదేర్ల సురేందర్ బి. సురేందర్ రావు గోలి గంగాధర్ శనిగరపు కుమారస్వామి ఆడెపు రాజశేఖర్ అన్ని మైన్స్ ఫిట్ సెక్రటరీలు KCHP జి శ్రీనివాసరావు MN GOC వి. సాయి ప్రకాష్ ఏరియా వర్కు షాప్ వి.సతీష్ సివిల్ రత్నం శివకుమార్ OC స్టోర్ జి.శరత్ S&PC కనుకుంట్ల రాజు ఏరియా హాస్పిటల్ యం.పద్మావతి బేస్ వర్కుషాప్ బండారు రవికుమార్ తదితరులు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## బహిరంగసభ విజయవంతం చేయండి

**దశ, కొత్తగూడెం:** ఈనెల 10వ తేదిన హైదరాబాద్ పెరేడ్ గ్రౌండ్‌లో జరిగే ప్రధానమంత్రి నరేంద్రమేడీ బహిరంగసభను విజయవంతం చేయాలని ఆదిలాబాద్ ఎంపీ గుండా నగేష్ కోరారు. మంగళవారం జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో జరిగిన ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశానికి ఆయన హజరై మాట్లాడారు. పలు అభివృద్ధి పనులు ప్రారంభించడానికి హైదరాబాద్‌కు ప్రధానమంత్రి నరేంద్రమేడీ వస్తున్నారని, పెరేడ్‌గ్రౌండ్లో ఏర్పాటుచేసిన బహిరంగసభకు జిల్లా నలుమూలల నుండి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తప్పకహాజరుకావాలని తెలిపారు.

పశ్చిమ బెంగాల్, అస్సాం, పుదుచ్చేరి రాష్ట్రాలలో బీజేపీ గెలుపొంది విధానాన్ని ఆదర్శంగా తీసుకొని తెలంగాణలో పార్టీ గెలిచేవిధంగా ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, పినపాక నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లు పొడియం బాలరాజు, నాయకులు ముస్కు శ్రీనివాసరెడ్డి, కొత్తగూడెం పట్టణ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన DSP M.అరుణ్ కుమార్‌ను కలిసిన భద్రాచలం బీజేపీ నాయకులు



**దశ, భద్రాచలం:** భద్రాచలానికి నూతనంగా నియమితులైన DSP M.అరుణ్ కుమార్ ని మంగళవారం భారతీయ జనతా పార్టీ (BJP) నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించి, బాధ్యతల స్వీకరణకు అభినందనలు తెలియజేశారు. ప్రాంతంలో చట్టవ్యవస్థను మరింత బలోపేతం చేయడంతో పాటు, ప్రజలకు వేగవంతమైన మరియు పారదర్శకమైన పోలీసింగ్ అందించాలని, సాధారణ ప్రజల సమస్యలను ప్రాధాన్యతగా తీసుకుని త్వరితగతిన పరిష్కరించాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కుంజా ధర్మారావు, కుంజా సంతోష్, నిడదవోలు నాగబాబు, ములిశెట్టి రామ్మోహన్ రావు, బోడ సత్యనారాయణ, ముత్యాల చంద్రశేఖర్, ములిశెట్టి నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్ లాల్ ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు




**దశ, వైరా:** వైరా నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు బానోత్ మదన్ లాల్ ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో లకావత్ గిరిబాబు మంగళవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. మదన్ లాల్ గారి సేవలు వైరా నియోజకవర్గానికి మరియు బీఆర్ఎస్ పార్టీకి ఎప్పటికీ మర్చిపోదని అన్నారు. వారి సతీమణి బీఆర్ఎస్ పార్టీ వైరా నియోజకవర్గ నాయకురాలు బానోత్ మంజుల ఆహ్వానం మేరకు ఇట్టి కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు గద్దగిరి సత్యనారాయణ, భూక్యా ధర్మ నాయక్, దుంపల వినోద్, కడియాల సుధాకర్ మరియు తదితరులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు మజ్జిగ పంపిణీ




**దశ, పినపాక:** మండల పరిధిలోని ఎల్చిరెడ్డిపల్లి గ్రామ పంచాయితీ పరిధిలో ఉపాధి హామీ కూలీలకు సర్పంచ్ సోడే విజయలక్ష్మి ఆధ్వర్యంలో మంగళవారం మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో భాగంగా చెరువులో పూడిక తీత జరుగుతున్న పని ప్రదేశంలో కూలీలు వేసవికాలం దృష్ట్యా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తర్వాత వారిని పని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏల్చిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆదినారాయణ, ఫీల్డ్ అసిస్టెంట్, మెట్లు కూలీలు పాల్గొన్నారు.

## BRS పార్టీ జిల్లా నాయకులు కామిరెడ్డి రామకుండా రెడ్డి పుట్టినరోజు వేడుకలు



**దశ, బూర్గంపాడు:** బూర్గంపాడు మండల BRS నాయకులు కామిరెడ్డి రామకొండారెడ్డి పుట్టినరోజు సందర్భంగా వారి నివాసంలో మంగళవారం మాజీ జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత రామ కొండ రెడ్డి దంపతులను శాడువాతో సత్కరించి కేక్ కట్ చూపించి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. బూర్గంపాడు మండల పరిధిలోని అన్ని గ్రామాల BRS పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసి కొండారెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బూర్గంపాడు మండలంలో గల అన్ని గ్రామ పంచాయతీలలో గల BRS పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆయా గ్రామాల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి హామీ పనుల్లో పాల్గొనేవారి శాతం పెంచాలి

❖ DLPO సుధీర్‌కుమార్

**దశ, పినపాక:** పినపాక మండలంలో ఉపాధి హామీ పనుల్లో పాల్గొనే కార్మికుల సంఖ్యను గణనీయంగా పెంచాలని DLPO సుధీర్‌కుమార్ సూచించారు. మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సర్పంచులు, ఉపాధి హామీ సిబ్బంది, గ్రామ సెక్రటరీలతో ప్రత్యేక సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. గ్రామాల వారీగా పనుల్లో పాల్గొనేవారి హాజరు తక్కువగా ఉన్న ప్రాంతాలను గుర్తించి, అక్కడ అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పథకం అమలులో ఎదురవుతున్న సమస్యలు, పనుల ప్రగతి, కార్మికులకు చెల్లింపులు వంటి అంశాలపై సమగ్రంగా చర్చించారు. ప్రతి గ్రామంలో అవసరమైన పనులను గుర్తించి, అర్హులైన కార్మికులను ఎక్కువగా భాగస్వామ్యం చేయాలని సూచించారు. గ్రామ స్థాయిలో అధికారులు సమన్వయంతో పనిచేస్తే ఉపాధి అవకాశాలు మరింత పెరుగుతాయని తెలిపారు. ఈ సమావేశానికి ఎంపీడీఓ సంకీర్త్, ప్రత్యేక అధికారి తాతారావు హాజరై పథకం అమలుపై తమ అభిప్రాయాలను వెల్లడించారు. సమావేశం ద్వారా ఉపాధి హామీ పనుల మెరుగుదలకు కార్యాచరణ రూపొందించారు. ఈ సమావేశంలో ఎంపీఓ వెంకటేశ్వరరావు, ఏపీవో వీరభద్ర స్వామి తదితర అధికారులు పాల్గొన్నారు.

# అఖిలభారత ఐక్య రైతు సంఘం(AIUKS) జాతీయ మహాసభలను జయప్రదం చేయండి




❖ సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) మణుగూరు డివిజన్ కార్యదర్శి ఆర్. మధుసూదన్ రెడ్డి.

**దశ, మణుగూరు:** ఈ నెల 11, 12, 13 తేదీలలో ఇల్లందులో జరిగే అఖిల భారత ఐక్య రైతు సంఘం(AIUKS) జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపందా) మణుగూరు డివిజన్ కార్యదర్శి ఆర్.మధుసూదన్ రెడ్డి రైతులను కోరారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనదేశంలో కోట్లాది మంది రైతులు మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న అతి సంపన్న అనుకూల విధానాల కారణంగా తీవ్రమైన సంక్షోభంలో చిక్కుకున్నారని అన్నారు.

ఈ సంక్షోభానికి అత్యంత భయంకరమైన నిదర్శనం ఐదు లక్షల మందికి పైగా రైతుల ఆత్మహత్యలే అన్నారు. సగటున మనదేశంలో ప్రతిరోజు 48 మంది రైతులు ప్రాణాలు తీసుకుంటున్నారు అని అన్నారు. కార్మిక వర్గం మరియు కష్టజీవులతో సహా ప్రజలందరికీ ఆహారాన్ని అందించేవారు ఆత్మహత్యల వైపు ఎందుకు నెట్టబడుతున్నారని ప్రశ్నించారు. ఈ హృదయ విదారక పరిణామానికి కారణం 1990 నుండి వరుసగా కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న రైతు వ్యతిరేక విధానాలే కారణమన్నారు. మన వ్యవసాయాన్ని మరియు రైతాంగాన్ని రక్షించుకోవడానికి రైతు అనుకూల మరియు కార్పొరేట్ వ్యతిరేక విధానాలు చాలా ముఖ్యం అన్నారు. దీనికోసం రైతాంగం యొక్క దేశవ్యాప్త పోరాటం నేటి అవసరమన్నారు.

ఈ నేపథ్యంలో బలమైన రైతాంగ ఉద్యమ నిర్మాణం కోసం అఖిల భారత ఐక్య రైతు సంఘం(AIUKS) జాతీయ మహాసభలను ఈనెల 11,12 ,13 తేదీలలో ఇల్లందులో జరుపుతుందని, 11వ తేదీన సాయంత్రం 5 గంటలకు భారీ ప్రదర్శన, బహిరంగ సభ ఉంటుందని, 12, 13 తేదీలలో ప్రతినిధుల సభ ఉంటుందని, ఈ మహాసభలకు(AIUKS) జాతీయ నాయకులు ప్రదీప్ సింగ్ ఠాగూర్, విమల్ త్రివేది, కృష్ణ గోగోయి, కెచ్చల. రంగారెడ్డి, డి.హెచ్. పూజార్(AIUKS) గౌరవ అధ్యక్షులు, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి. నరసయ్య, సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు. రంగారావు తదితరులు హాజరవుతారని ఈ మహాసభలను విజయవంతం చేయాలని రైతాంగాన్ని కోరారు. ఈ సమావేశంలో పి. సంజీవరెడ్డి, ఎం.రామయ్య, ఎన్. సంజీవరెడ్డి, ఎం.శ్రీనివాస్ రెడ్డి, రాములు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పెండింగ్ బిల్లులు చెల్లించాలని కూలీలు ఆందోళన

**దశ, మణుగూరు:** మణుగూరు మండలం పగిడేరు గ్రామానికి చెందిన ఉపాధిహామీ కూలీలు పెండింగ్‌లో ఉన్న కూలీ డబ్బుల చెల్లించాలని మంగళవారం మణుగూరులో గల ఉపాధి హామీ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. గత ఎన్నో రోజులుగా చేసిన కూలీ పనుల బాపతు డబ్బులు ఇప్పటి వరకు ఎకౌంట్‌లో పడలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యాలయం ముందు బైఠాయించి పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉపాధి కూలీలు ఆందోళన చేస్తున్న విషయం తెలుసుకొని మణుగూరు MPO వెంకటేశ్వర్లు అక్కడికి చేరుకున్నారు. కూలీలతో మాట్లాడి



పెండింగ్ లో ఉన్న కూలీల డబ్బుల సమస్యని తక్షణమే పరిష్కరిస్తానని MPO వెంకటేశ్వర్లు హామీ ఇచ్చారు. దీంతో కూలీలు ఆందోళన విరమించుకున్నారు.

## దహన సంస్కారాలకు వితరణ

**దశ, మణుగూరు:** మేము సైతం మిత్ర మండలి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత సేవా కార్యక్రమాల్లో భాగంగా మణుగూరు మున్సిపాలిటీ రాజుపేట ప్రాంతానికి చెందిన పరంకుశ బంగారమ్మ (41) అనారోగ్యంతో మంగళవారం మరణించారు. వీరిది నిరుపేద కుటుంబం అని తెలిసి మేము సైతం మిత్రమండలి చారిటబుల్ ట్రస్ట్ స్పందించి ట్రస్ట్ ద్వారా బంగారమ్మ కుటుంబ సభ్యులకు రూ.3 వేలు రూపాయలు దహన సంస్కరాల కోసం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేము సైతం మిత్ర మండలి చారిటబుల్ ట్రస్ట్ కోశాధికారి రంగా శ్రీనివాస్ రావు, ఉపాధ్యక్షులు మంగి మల్లికార్జున్ యాదవ్, అంబులెన్స్ డ్రైవర్ ప్రదీప్, ట్రస్ట్ సభ్యులు P జగన్ మోహన్, చిందుకూరి రామారావు, శ్యామ్, కేశవ తదితరులు పాల్గొన్నారు.